

కొడంగల్‌లో నిర్వహించిన రైతు ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

రుణమాఫీపై బహిరంగ చర్చకు సిద్ధమా ?

- చేతకాకపోతే రాజీనామా చెయ్
- ప్రభుత్వ మెడలు వంచితీరుతాం
- రైతుల పక్షాన పోరాడుతాం
- సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి సవాల్

కొడంగల్, ఆగస్టు 22: ఎన్నికలకు ముందు ఎటువంటి షరతులు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంక్షలను విధిస్తూ రైతులను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు స్థానిక అంబేద్కర్ కూడలిలో ఆందోళన చేశారు. ముందుగా అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో డిసెంబర్ 9నాటికి రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ, ఎన్నికల తరువాత ఆగస్టు 15కు పొడిగించారని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ కనీసం 30 శాతం మంది రైతులకు రుణమాఫీ అందించలేదని ఆరోపించారు. రుణమాఫీ కోసం మొదట్లో రూ.46వేల కోట్లు కేటాయిస్తామని, ఆ తరువాత రూ.31వేల కోట్లు అవసరమని, ఖమ్మం జిల్లాలోని సభలో రైతు రుణమాఫీకి రూ17వేల కోట్లు జమచేశామని చెప్పుకోవడంలో ఎంత వరకు నిజమని పేర్కొన్నారు. ఎక్కడ రూ.46వేల కోట్లు, జమ చేసింది రూ.17 వేల కోట్లు అంటే ఏ స్థాయిలో రుణమాఫీ జరిగిందో ప్రజలు గుర్తించాలన్నారు.

సీఎం సొంత నియోకవర్గమైన కొడంగల్‌లో 52వేల మంది రైతులు రుణాలు తీసుకుంటే కేవలం 18వేల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. మిగతా వారు రుణమాఫీకు అర్హులు కారా..? ప్రశ్నించారు. ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేసే వరకు రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వం మెడలు వంచి రుణమాఫీతో పాటు 6 గ్యారెంటీలు అమలు చేసే వరకు వదిలేది లేదన్నారు. రుణమాఫీపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సీఎంకు సవాల్ విసిరారు. వందశాతం రుణమాఫీ చేసేందుకు చేతకానప్పుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 9నెలల కాలం గడుస్తున్నప్పటికీ 6 గ్యారెంటీలు ఎందుకు అమ లు కావడం లేదని ప్రశ్నించారు.

రేవంత్‌రెడ్డి సీఎం అయితే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, నియోజకవర్గ రైతులకు మంచి రోజులు వస్తాయని ఓట్లు వేసి ప్రజలు గెలిపిస్తే.. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి కమీషన్‌ల వ్యాపారానికి తెర తీసినట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఎది గేందుకు అభివృద్ధి పేరుతో కాలుష్య ఫార్మా కంపెనీలను కొడం గల్ ప్రజలకు అంటగట్టేందుకు ఒడిగట్టినట్లు తెలిపారు. జడ్చర్ల ప్రాంతంలోని ఒక్క ఫార్మా కంపెనీతో 30 గ్రామాలు తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఫార్మా కంపెనీల ఏర్పాటుతో కమీషన్లు రాబట్టుకునే విధంగా రైతుల మెడకు ఉచ్చుబిగిస్తున్నట్లు ఆరోపించారు. మూడువేల ఎకరాల్లో కాలు ష్యం వెదజల్లే ఫార్మా కంపెనీలు కాకుండా, ఐటీ కంపెనీ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో చాలా వరకు నిరుద్యోగ సమస్య తీరుతుందని, త్వరితగతిన ఈ ప్రాంతం అభివృద్ధి చెందు తుందన్నారు. అటువంటి కంపెనీలను ప్రోత్సహించాలి కానీ ప్రజ లకు నష్టం కలిగించే కంపెనీలు ఏర్పాటు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు అవుతాయని, వృద్ధులు, మహిళలు, రైతు లు ఆశతో ఎదురు చూస్తున్నారని, అధికారాన్ని చేజిక్కించు కునేందుకే గ్యారెంటీల గ్రామాగా పేర్కొన్నారు. కరెంటు లేకపాయె.. తాగునీళ్ల కష్టాలు మొదలయ్యాయని నియోజక వర్గ ప్రజలు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో కొడంగల్ నియోజవర్గాన్ని సస్యశ్యా మలంగా తీర్చిదిద్దేందుకు గాను కేసీఆర్ యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి 80శాతం పూర్తి చేశారని, కాలువలకు తవ్వ కానికి టెండర్ ప్రక్రియ మాత్రమే మిగిలిందన్నారు. కేవలం రూ. మూడు నుంచి ఐదు కోట్లు వెచ్చిస్తే నియోజకవర్గంలోని లక్షా 49వేల ఎకరాలకు సాగునీరందేదని తెలిపారు. కానీ ఆ ప్రాజెక్టు ప్రారంభం అయితే కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతో పాల మూరు-రంగారెడ్డిని చేపట్టకుండా కొడంగల్-నారాయణపేట ఎత్తి పోతలు అంటూ తెరపైకి తీసుకొచ్చినట్లు ఆరోపించారు.

కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతలతో నియోజకవర్గానికి కేవలం 40వేల ఎకరాలకు మాత్రమే సాగునీరందుతుందన్నారు. కమీషన్ల కోసం ప్రాజెక్టులు మార్చి, ఫార్మా కంపెనీలు తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ కూడలి నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వ హించి ఇచ్చిన హామీలను నెరవేర్చని సీఎం రేవంత్‌రెడ్డిపై చర్య లు తీసుకోవాలని పోలీసులకు, వంద శాతం రుణమాఫీ జరి గేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు పత్రాలను అందజేశారు. కార్యక్రమాల్లో కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, దుద్యాల మండలాల బీఆర్ఎస్ నాయకులు కోట్ల మహిపాల్, విష్ణువర్ధన్‌రెడ్డి, కోట్ల యాదగిరి, చాంద్‌పాషా, నరేశ్, శ్రీనివాస్‌రెడ్డి, గుండప్ప, రఘుపతిరెడ్డి, ముక్తార్, బాబర్, దేశ్యానాయక్, నారాయణరెడ్డి, ఫకీరప్ప, భీములు పాల్గొన్నారు.

ఒట్టేసి మోసం చేసిన సీఎం

రుణమాఫీపై పొంతన లేకుండా మాట్లాడుతున్న మంత్రులు ■ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగిలో నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి, ఆగస్టు 22: పంద్రాగస్టు వరకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై ఒట్టేసిన సీఎం రేవంత్‌రెడ్డి, అసంపూర్తిగా రుణమాఫీతో ప్రజలను మోసం చేశారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి విమ ర్శించారు. నలభై శాతం రైతులకే రుణమాఫీ చేపట్టి వంద శాతం చేసి నట్లు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏ ఒక్క గ్రా మంలో సైతం వంద శాతం రైతులకు రుణమాఫీ జరగలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం బేషరతుగా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం పరిగిలోని బస్టాండ్ దగ్గర మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం మోసపూరిత వాగ్దానాలతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రెండు దఫాలు లక్ష రూపాయలు రుణమాఫీ చేసినట్లు గుర్తుచేశారు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఎన్నికల సమ యంలో రుణమాఫీ జరిగిన రైతులందరూ బ్యాంకులకు వెళ్లి రూ. 2లక్షలు రుణం తెచ్చుకోండి డిసెంబర్ 9వ తేదీన ఏక కాలంలో రూ. 2లక్షలు మాఫీ చేస్తామని చెప్పారన్నారు. రుణమాఫీపై నాన్చుడు ధోరణి అవలంబిస్తూ చివరకు పంద్రాగస్టు వరకు రూ.2లక్షలు రుణ మాఫీ చేస్తామని ఎక్కడికి వెళ్తే అక్కడి దేవుళ్లపై రేవంత్‌రెడ్డి ఒట్టు వేసి చెప్పి 40శాతం రైతులకే రుణమాఫీ చేశారని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు రూ.49వేల కోట్లతో రుణమాఫీ అని ఊదరగొట్టి చివరకు ఆగస్టు 15వ తేదీ నాటికి రూ.17,933కోట్లు రుణమాఫీ చేశామని ప్రకటించారన్నారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి, మం త్రుల మాటలకు ఎక్కడా పొంతన లేకుండాపోయిందని విమర్శిం చారు. 40లక్షల పైగా మంది రైతులు రూ.2లక్షల వరకు రుణాలు తీసు కున్నారని ప్రభుత్వమే చెప్పి, 22లక్షల మందికే రుణమాఫీ చేసిందన్నారు. ఇంకా రూ.12వేల కోట్లు ఇవ్వాలి, త్వరలోనే వేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు కింద పెట్టుబడి సాయంగా రూ.73వేల కోట్లు రైతులకు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వానకాలంలో ఇప్పటి వరకు రైతుబంధు ఊసే లేదన్నారు. రైతుబంధు పెట్టుబడి సాయం సంవత్సరానికి ఎకరాకు రూ.15వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, గద్దె ఎక్కిన తర్వాత గత యాసంగిలో అరకొరగా ఇచ్చి, ఈ వాన కాలంలో ఇప్పటివరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమ ర్శించారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు, కౌలు రైతులకు సాయం చేస్తామని చెప్పి ఎగనామం పెట్టారన్నారు. ఆడప డచులకు నెలకు రూ.2500 ఇస్తామని, రూ.2000 పింఛన్‌ను రూ.4000కు పెంచుతామని, ఇంట్లో ఇద్దరికి పింఛన్ ఇస్తామంటూ మోసం చేశారన్నారు. కల్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఏ ఒక్క హామీ నెరవేర్చలేని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు కష్టాలు, నీటి కష్టాలు ఎదుర వుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రూ.2లక్షల వరకు రైతు లకు రుణమాఫీని బేషరతుగా చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సంపూర్ణ రుణమాఫీ జరిగే వరకు బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాడు తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం అరవిం దరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్. ఆంజనేయులు, సీనియర్ నాయకులు మేడిద రాజేందర్, పి.వెంకటయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్. భాస్కర్, మాజీ సర్పంచ్‌లు జి.అశోక్‌వర్ధన్‌రెడ్డి, నల్క జగన్, పటేల్ జగదీశ్వర్, జంగయ్య, బీఆర్ఎస్ నాయకులు యాదయ్య, విజయ్, బి.రవికుమార్, వారాల రవీం ద్ర, ఎదిరె కృష్ణ, నాగేశ్వర్, తాహెర్‌అలీ, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా నిరసనలు..

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం • పోరాటం ఆపేది లేదని వెల్లడి

దోమలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కులకచర్లలో ...

పూడూరు మండలం మన్నెగూడలో ...

మర్పల్లిలో ...

పరిగి, ఆగస్టు 22 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బేషరతుగా రైతులకు రూ.2లక్షల వరకు రుణ మాఫీ చేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ రైతులపక్షాన పోరా డుతుందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం నియోజకవర్గంలోని దోమ, కులకచర్ల, పూడూరు మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేశారు. దోమ, కులకచర్లలలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పూడూరు మాజీ ఎంపీపీ మల్లేశం, దోమ మాజీ జడ్పీటీసీ బోయిని లక్ష్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, కులకచర్ల మాజీ మార్కెట్ చైర్మన్ హరికృష్ణ, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు పీరంపల్లి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి బేషరతుగా రూ.2లక్షల వరకు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు గ్రామాల్లో సగం లోపు రైతులకే రుణమాఫీ జరిగిందన్నారు.

ప్రభుత్వం వంద శాతం రుణమాఫీ చేశామని అసత్య ప్రచారం మానుకోవాలని సూచించారు. రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ జరిగే వరకు పోరాటం కొనసా గిస్తామని అన్నారు. రైతుబంధు సైతం రైతులకు అందించడం లో ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమాలలో కులకచర్లలో బీఆర్ఎస్ మం డల ప్రధాన కార్యదర్శి నర్సింహులు, మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాల కృష్ణయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రాములుగౌడ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు సార శ్రీనివాస్, రాజప్ప, నాయకులు మొగులయ్య, వెంకట్, లక్ష్మ య్య, పెంటయ్య, దోమలో మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు రాజి రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, బీఆర్ఎస్ నాయకులు కృష్ణా రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శషిదర్‌రెడ్డి, రామన్న మా దిగ, మన్నెగూడలో మాజీ సర్పంచ్‌లు బుచ్చన్న, వినోద్‌గౌడ్, దేవనోనిగూడ వెంకటయ్య, ఆదిల్, జావిద్, సాయిలు, రాంచంద్రయ్య పాల్గొన్నారు

వికారాబాద్ : ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ నియో జకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నాలు చేశారు. ధారూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయ కుడు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కోట్‌పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. మర్పల్లి మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మధుకర్ మండల నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. కార్యక్ర మంలో మాజీ వైస్ ఎంపీపీలు అంజయ్య గౌడ్, మోహన్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పంజుగుల శ్రీశైల్‌రెడ్డి , గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్



ఆందోళనలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీశైల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్ తదితరులు

తాండూరు, ఆగస్టు 22: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ పెద్ద బూటకమని... మోసమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పంజుగుల శ్రీశైల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్ ఆరోపించారు. గురువారం తాండూరు పట్టణం ఇందిరాచౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సీఎం డౌన్, డౌన్... రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని నినదించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పంజుగుల శ్రీశైల్‌రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్యం చెబుతుందన్నారు. రైతులను ఏడిపిస్తున్న పాపం రేవంత్‌కి తగులుతుందన్నారు. కాంగ్రెస్ పాలకులు మోసగాళ్లల మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తాండూరు నియోజక వర్గంలో కనీసం 40 శాతం మంది రైతులకు కూడా రుణ మాఫీ కాలేదన్నారు. అడ్డగోలు ఆంక్షలతో రైతులకు టోపీ పెట్టిన ప్రభుత్వం దిగొచ్చి రైతులకు క్షమాపణ చెప్పి రూ.2 లక్షలు రుణమాఫీ చేసే దాక రైతుల పక్షాన పోరాడుతామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న మోసాలను ఇప్పటికైనా గ్రహించి రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్ మాట్లాడుతూ రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆంక్షల కొరడా విధించడంతో రైతులు రోడ్లపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సవాలక్ష కొర్రీలు పెట్టడంతో సగం మంది రైతులకు కూడా మూడు విడుతల్లో రుణమాఫీ కాలేదన్నారు. మాటలతో మాయ చేసి అన్నదాతల ఆగ్రహాన్ని ఆపలేరన్నారు. అన్నదాతలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని అమలు చేపించేలా నిత్యం కాంగ్రెస్‌పై వత్తిడి తెస్తామన్నారు. ఎక్కడ అన్యాయం, అక్రమాలు జరిగితే సహించమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నోటిని అదుపులో పెట్టుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వెంటనే అందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నరేందర్‌గౌడ్, వీరేందర్‌రెడ్డి, కోహిర్ శ్రీనివాస్, రామలింగారెడ్డి, శ్రీనివాస్‌చారి, నర్సింహులు, వెంకట్‌రెడ్డి, యూనుస్, సలీం తదితరులున్నారు.

గిరిజన సింహగర్జన విజయవంతం చేయాలి

పరిగి, ఆగస్టు 22: సెప్టెంబర్ 9వ తేదీన గిరిజన సింహగర్జన-చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ పేర్కొన్నారు. పరిగిలో జరిగిన జిల్లా సేవాలాల్ సేన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జీవో 33 ద్వారా సాధించుకున్న గిరిజనుల 10శాతం రిజర్వేషన్‌ను అడ్డుకోవాలని కొందరు హైకోర్టులో ఐదు కేసులు వేయడం దుర్మార్గమని అన్నారు. చేవెళ్లలో గిరిజన డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. తండాల పంచాయతీ కింద ఉన్న 29శాఖల ఉద్యోగాలు గిరిజనులతో భర్తీ చేయాలన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా జటావత్ శంకర్‌నాయక్, గౌరవాధ్యక్షుడిగా రవీనానాయక్, ప్రధాన కార్యదర్శిగా సురేశ్‌నాయక్, ఉపాధ్యక్షుడిగా రాజూనాయక్, యువసేన అధ్యక్షులుగా తిరుపతి, రైతు సేన అధ్యక్షుడిగా చంద్రనాయక్, పరిగి నియోజకవర్గం ఇన్‌చార్జీగా తులసీరాం ఎన్నికవగా, వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అజయ్‌నాయక్, కొర్ర శ్రీను నాయక్, రవినాయక్, కిషన్‌నాయక్, శంకర్‌నాఆయక్, రాజ్‌కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

మండల వ్యవసాయ అధికారి బదిలీ

పెద్దేముల్, ఆగస్టు 22: మండల వ్యవసాయ అధికారి షేక్‌నజీరోద్దీన్ బదిలీ అయ్యారు.ఈ మేరకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుమారు ఏడు సంవత్సరా లుగా పెద్దేముల్ మండల వ్యవసాయాధికారి షేక్ నజీరోద్దీన్ మండల ప్రజలకు, రైతులకు సేవలను అందించారు.

ప్రశాంతంగా బంద్..

కులకచర్ల, ఆగస్టు 22: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్ కార్యక్రమంలో భాగంగా చౌడాపూర్ గురువారం సంపూర్ణ బంద్ నిర్వహించారు. మండల కేంద్రంలో దుకాణాల యజ మానులు స్వచ్ఛందంగా వారి దుకా ణాలను మూసివేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సుధాకర్‌రెడ్డి, ఎల్పటి అశోక్ కుమార్, రాందాస్‌నాయక్, బందయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

FARM PLOTS SALE
★యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో & బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి॥ 7780483434.
NT-332574

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

IN THE COURT OF HON'BLE IX ADDL: DISTRICT JUDGE RANGA REDDY DISTRICT : AT L.B.NAGAR
I.A.NO. 26 OF 2023
in
O.S.NO. 544 OF 2022

Between:
Smt. G.Pentamma ...Petitioner/Plaintiff
And
Malgari Vishnuvardhan Reddy And others ...Respondents/Respondents/Defendants
To
R7. Mr. Athaluri Veeranjaneya Prasad, S/o. Late A.Ankineedu, Aged 50 years, Occ: Business, R/o. Flat No. 205, H.No.1-11-239, Sri Vishnu Srivatsa Mansion, Shyamlal Building, Begumpet, Hyderabad.
Proposed Respondent No. 7/ Proposed Defendant No. 7

Please take notice that, petitioner herein has filed OS.No. 544 of 2022 on the file of Hon'ble IX Addl. District Judge, Ranga Reddy District at L.B.Nagar, wherein IA No. 26 of 2023 filed seeking to implead you as party defendant No. 7. The Hon'ble Court passed orders granting permission for substitute service of notices on the proposed respondent No. 7. As such you i.e., proposed respondent No. 7 is hereby intimated to appear before the Hon'ble IX Addl. District Judge, Ranga Reddy District at L.B.Nagar on 28-08-2024 in connection with IA.No. 26/2023 in OS.No. 544/2022 at 10.30 A.M. either personally or through Advocate.

(AS PER THE ORDERS OF THE HON'BLE COURT)
Sd/- M.V. HANUMANTHA RAO, K.SEETHARAMA RAO, Advocates
1-3-183/40/68/C/2, Gandhinagar, Hyderabad-80, **9948130900.**

కోట్‌పల్లిలో ...

ధారూరులో ...

అమ్మకోసం ఓ మొక్క నాటుదాం

మొక్కలు నాటుతున్నఅధికారులు, విద్యార్థులు

బషీరాబాద్/కులకచర్ల/ధారూరు, ఆగస్టు 22 : ప్రతి ఒక్కరూ అమ్మకోసం ఓ మొక్క నాటాలని బషీరాబాద్ ఎంపీడీవో గాలి యాదయ్య అన్నారు. జాతీయ వృక్ష దినోత్సవంలో భాగంగా అమ్మకోసం ఓ మొక్క అనే కార్యక్రమాన్ని అన్ని పంచాయతీల్లో నిర్వ హించారు.

ఎంపీడీవో మైల్వార్, మంతన్‌గౌడ్, తెలంగాణ మోడల్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో కరీం, వైద్యాధికారి డాక్టర్ వాజిహుద్దీన్, సీహెచ్‌వో సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటా రు. ధారూరు మండల పరిధిలోని హరిదాస్‌పల్లి గ్రామ సమీపంలో ఎంపీడీవో నర్సింహులు మండల అధికారులతో కలిసి రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటి నీరు పోశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668
: 80966 77962